# ఆంధ్రభారతి

# ANDHRA BHARATHI

## వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య వైభవం

### అంతర్జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

### 2 & 3 ఏప్రియల్ 2018

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో

A SPECIAL ISSUE ON "THE GLORY AND POMP OF ONE THOUSAND YEARS OLD TELUGU LITERATURE

NATIONAL SEMINAR RESEARCH PAPERS
HELD ON 2, 3 APRIL 2018.




తెలుగు విభాగం

యస్.వి.కె.పి. & డా॥ కె.యస్. రాజు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల

Recognised by UGC as "College with Potential for Excellence" Accredited by NAAC with Grade "A"

పెనుగొండ - 534 320. ప॥గో॥జిల్లా. ఆంధ్రప్రదేశ్

International Seminar papers on 'The Glory and Pomp of One Thousand Years Old Telugu Literature' named as a **"Andhra Bharathi"**

First Edition : 2018
Copyright © Chief Editor

Hon'ble Editor : **Dr. N. Suryanarayana Raju**

Chief Editor : **Dr. R. Rama Mohana Rao**

Editor : **Dr. K.V.N.D. Varaprasad**

ISBN No. **978–93–5300–753–9**

Copies : **500**

Price : Rs.**300/-**

D.T.P. :
**Rama Krishna Koppula**
**Cell: 94947 20463 & 94915 74733**

Cover page design:
**S.R. DTP**
**Rajahmundry**
**Cell: 99669 32012**

Publisher:
**Department of Telugu**
**S.V.K.P. & Dr. K.S. Raju Arts & Science College**
**Penugonda – 534 320, W.G.Dist. A.P.**

Printers :
**S.R. DTP**
**Rajahmundry**
**Cell: 99669 32012**

For Copies :
**Department of Telugu**
**S.V.K.P. & Dr. K.S. Raju Arts & Science College**
**Penugonda – 534 320, W.G.Dist. A.P.**

# విషయ సూచిక


1. గిడ్డాపు సత్యంగారి మృత్యుంజయుడు కావ్య వైశిష్ట్యము–డా॥ సర్వా సీతారామచిదంబరశాస్త్రి 1-7
2. హర్ష వర్ధనాల విశ్లేషణ – డా॥ నడపన వేంకటేశ్వర రావు 8-15
3. "పరిశోధన పరమేశ్వరులు" – నిడుదవోలు వేంకటరావు – ప్రొ॥ వెలమల సిమ్మన్న 16-21
4. మరపురాని మహామనీషి – తిరుమలరామ చంద్ర – ప్రొ॥ కొండపల్లి సుదర్శనరాజు, ప్రొ॥ వెలమల సిమ్మన్న 22-26
5. సాహిత్య దివాకరుడు – ఆచార్య దివాకర్ల –ప్రొ॥ జర్రా అప్పారావు, ప్రొ॥ వెలమల సిమ్మన్న 27-31
6. జాషువా దర్శించిన గాంధేయవాదం – డా॥ రంకిరెడ్డి రామమోహనరావు 32-36
7. జ్ఞానానందకవి సాహిత్యంలో పండుగల ప్రస్తావన –డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్ 37-42
8. ఆముక్త మాల్యద, శుక సప్తతి, హరివంశం కావ్యాలలో గ్రామీణ జీవన చిత్రణ – డా॥ టి. చక్రధరస్వామి 43-47
9. మహాకవి గిడ్డాపు సత్యంగారి పద్యకవితావైభవం – డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ 48-55
10. మంకెనపూవు – దళిత స్త్రీవాదం – డా॥ మెండా దేవానంద్ కుమార్ 56-52
11. జానపద సాహిత్యం – హాస్యం – డా॥ దాసర విజయకుమారి 61-59
12. వినూత్న సాహిత్య ప్రక్రియ–పెళ్ళాడే బొమ్మ–నవలా లేఖావళి – డా॥ వి. ఎన్. మంగాదేవి 68-63
13. బహుముఖ ప్రజ్ఞావంతుడు – మోదుకూరి జాన్సన్ – డా॥ కె. సురేశ్ కుమార్ 72-67 75
14. ప్రపంచీకరణ – నేటి విద్యావ్యవస్థ – డా॥ సిహెచ్. కిషోర్ 76-71
15. కరుణశ్రీ కవిత్వం – అభ్యుదయ దృక్పథం – డా॥ గుమ్మా సాంబశివరావు 80-75
16. 'అధ్యయన భారతి' ఉపాధ్యాయుల అప్పలనరసింహమూర్తిగారి రచనలు – శ్రీలక్ష్మి చివుకుల 84-81
17. అన్నమయ్య సాహిత్య సేవ – సామాజిక దృక్పథం – జాడ రాజేశ్వరరావు 90-85
18. బహుముఖ ప్రజ్ఞాశాలి అడవి బాపిరాజు – డా॥ మామిడి లింగయ్య 94-99
19. వివక్షల కొలిమిలో మైనారిటి కవిత్వం – నందిగామ నిర్మలకుమారి 100-103
20. నీతులకు అక్షయ పాత్ర చిన్నయసూరి నీతి చంద్రిక – డా॥ ఒభిన్ని శ్రీహరి 104-108
21. వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం – తొలి తెలుగు నాటకాలు – డా॥ చుక్కా యశోద 109-112
22. మహాభారతం – గురుశిష్య సంబంధం – డా॥ పి.వి.ఉమాశశి 113-118
23. రామదాసు కీర్తనల్లో వ్యాజస్తుతి – డా॥ పి.లలితవాణి 119-125
24. తెలుగులో గజల్ ప్రస్థానం – పి. విజయ్ కుమార్ 126-132
25. సర్వశ్రీ కానూరి బదరీనాథ్; శ్రీ బూర్గుల మురళీకృష్ణ & టి.వై.యస్. రచనల పరిచయం – శ్రీమతి చిట్టా లక్ష్మీ రేణుక 133-138
26. శ్రీ యం.ఆర్.వి.యస్.మూర్తి కథల పరిచయం – డా॥ శ్రీమతి తాడేపల్లి వీరలక్ష్మి 139-142
27. నవలా సాహిత్యము – నవల రచయితల పరిచయం – డా॥ పుట్ట శ్రీనివాసులు 143-149

 ISBN : 978-93-5300-753-9

# 13. బహుముఖ ప్రజ్ఞావంతుడు - మోదుకూరి జాన్సన్

డా|| కె. సురేశ్ కుమార్
తెలుగు అధ్యాపకులు
టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల
కందుకూరు - ప్రకాశం జిల్లా
చరవాణి : 94405 43860

అంతా వేగవంతమైన నేటి జీవితాల్లో గతాన్ని గుర్తు చేయటం అవసరం అయ్యింది. మన భాష, సాహిత్యం, సంస్కృతి మన వారికే పరాయిదైపోతున్న నేటికాలంలో ఇది మరీ అవసరంగా మారింది. ఆధునికంగా, సాంకేతికంగా ఎంతో ముందుకెళ్ళా మనుకుంటున్న నేడు దానికి భిన్నమైన, విచిత్రమైన పరిస్థితులు దేశంలో కనిపిస్తున్నాయి. అందుకే మన సంస్కృతిని, చరిత్రని, భాషని, సాహిత్యాన్ని, ప్రముఖులని గుర్తు చేసుకోవాల్సిన అవసరత ఏర్పడింది. ఈ క్రమంలో "కళ ప్రతిఫలం కోరని ఒక పవిత్రమైన కృషిగా, తృప్తిగా నేను నిర్ణయించుకున్నాను" అన్న 'అగ్నికవి' మోదుకూరి జాన్సన్' గురించి స్థూలంగా పరిచయం చేస్తాను.

"ఇంతింతై వటుడింతయై... అన్నట్టు మోదుకూరి జాన్సన్ ఎదిగాడు. ఈయన రచయిత, నటుడు, నాటక ప్రయోక్త, సంగీత దర్శకుడు. సినిమాలకి కథ, మాటలు, పాటల రచయిత, నాటక రచయిత, గాయకుడు, హేతువాది, స్వేచ్ఛావాది, మంచి వక్త, సామాజికోద్యమకారుడు, కార్మికోద్యమ నాయకుడు ఇలా పలు తెఱగుల ప్రతిభా పాటవాలు గలవాడు చిన్నప్పటి నుంచి నాటకాలు 1970 నుండి 1988 వరకు సినిమాలు, నాటకాలు, వివిధ ఉద్యమాలు లోకంగా బ్రతికాడు. సాహితీలోకంలో, సినిమా లోకంలో తనకంటూ ఒక పుటని ఏర్పరచుకున్నాడు. ఈ ఎదుగుదలకి బీజాలు ఆంధ్రాపారిస్‌గా ప్రసిద్ధి పొందిన తెనాలి ప్రాంతంలో పడ్డాయి. ఆగస్టు-8-1936న కొలకలూరులో మోదుకూరి గురవయ్య, రత్నమ్మ దంపతులకు పుట్టారు. కొలకలూరు, దుగ్గిరాలల్లో పాఠశాల విద్య, గుంటూరు ఎ.సి. కళాశాలలో డిగ్రీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి 'లా' పూర్తి చేశారు. అక్కడే కొన్నాళ్ళు ఉద్యోగం చేసారు. ఆ తర్వాత హైదరాబాద్ చేరి ప్రభుత్వ అనువాద శాఖలో పనిచేశారు. ఢిల్లీలో జరిగిన యువజనోత్సవాలలో పాల్గొని బహుమతులు పొందారు. తెనాలిలో కొన్నాళ్ళు 'లాయరు'గా 'ప్రాక్టీస్' చేశారు. చిన్నతనం నుంచి నలుగురితో కలివిడిగా ఉండటం, నలుగురిని కూడగట్టడం, ఆటలు ఆడటం, నాటకాలు వేయడం, వేయించడం గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుదేవారని కొలకలూరి పెద్దలని కలసినపుడు ప్రస్తావించారు. వీరి సాహిత్య, సినీరంగ జీవితాన్ని స్థూలంగా చూద్దాం.

**నాటక కర్త :** సామాజిక న్యాయం ఉండాలని వీరి కోరిక, ఎన్నో సామాజిక రుగ్మతలని చూస్తున్న వీరు వాటిపై స్పందించారు. రచయితగా నాటకాలు వెలువరించారు ఆ క్రమంలో వీరు

 ISBN : 978-93-5300-753-9

నటనాలయం, దేవాలయం, హృదయాలయం నిచ్చెన మెట్లు, కాకి కవి మాతంగ సమ్రాట్ వీరబాహు, సిలువభారం మొదలగు నాటకాలు ధక్కాభిషేకం నవల రాశారు.

'రాగ హృదయం' రూపకానికి నేపథ్యగానం అందించారు. ఛండాలిక, పైరుపాట రూపకాలకు సంగీత దర్శకత్వం వహించారు. వీరి 'నటనాలయం' నాటకం వీరికి గొప్ప పేరు తెచ్చింది. అనేక ప్రదర్శనలు పొందింది. ఈ నాటకానికి ముందుమాట రాసిన రావిశాస్త్రి "శ్రీ మోదుకూరి జాన్సన్ గారికి ఏం సాధించాలని ఉందో నాకు తెలియదు గానీ ఈ నటనాలయం చదివితే ఆయనకు ఉన్నతమైనదీ, ఉత్తమమైనది ఏదో సాధించాలని ఉందని మాత్రం మనకు తెలుస్తుంది అంటారు.

అలాగే ఆనాటి నటులు ఒక్కసారైనా 'నటనాలయం' నాటకం వేయాలని, అందులోని రాజారావు పాత్ర ధరించాలని ఉవ్విళ్ళూరే వారని ప్రసిద్ధ రంగస్థల నటులు నేతి అనంతరామశాస్త్రి అంటారు.

ఇక ఈ నాటకం చూసిన ప్రసిద్ధనటులు అక్కినేని నాగేశ్వరరావు గారు "ఈ నాటకం" గొప్పది ఈ నటులు అంతకంటే గొప్పవాళ్ళు. ఇటువంటి నాటకాన్ని సంవత్సరానికి ఒకటైనా చూడగలిగితే మాలోని నటుడు నిద్రాణమై పోకుండా ఒక నూతన ఉత్ప్రేరణ కలిగించుకొని మరికొంత కాలం జీవిస్తారు" అంటారు.

ఇది కళ, కళారంగం, కళాకారుల తపన, వారి జీవితాల గురించి గొప్పగా చెప్పిన నాటకం ఆ దశాబ్దంలో వచ్చిన అత్యున్నత నాటకాలలో ఈ నటనాలయం నిలుస్తుంది.

ఈ నాటకం ప్రదర్శన చూసిన సినీ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు గారు జాన్సన్‌లోని ప్రతిభని గమనించి సినిమారంగ ప్రవేశానికి బాటలు సరళం చేశారు.

'నిచ్చెన మెట్లు', నాటకం : కులవ్యవస్థ మీద ఎక్కుపెట్టిన బాణం ఈ నాటకం. సామాజిక న్యాయం ఉండాలంటూ బలంగా చాటిన నాటకం ఇది. 1970వ దశకం నాటికే సామాజిక న్యాయం అంశాన్ని లేవనెత్తాడు. ఈ మధ్యకాలంలో యస్.సి.ల వర్గీకరణ కోసం ఉద్యమం నడుస్తోంది, ఎవరి వాటా వారికి దక్కాలి, ఐకమత్యంతో ముందుకు సాగాలి అని జాన్సన్ ఆనాడే ప్రతిపాదించారు.

ఈ నాటకానికి ముందు మాట రాసిన బోయి భీమన్న గారు జాన్సన్‌ని పాత్రచిత్రణ పితామహునిగా అభివర్ణించాడు అలాగే "ఏ చిరుగాలికైనా తొణికి పొర్లే కారుణ్యం అంచులు మోసి ఉన్న పూర్ణ హృదయుడు" అని జాన్సన్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాడు.

అలాగే మాతంగ సమ్రాట్ వీరబాహు, దేవాలయం నాటకాల్లో దళితుల చారిత్రకత, అంటరానితనం గూర్చిన విషయాలు ప్రస్తావిస్తాడు. దేశ ప్రగతికి కులం ఎలా అడ్డుగోడగా నిలిచిందో, సమాజం వెనుకబాటుకి కులం, మూఢ విశ్వాసాలు ఎలా కారణమౌతున్నాయో చెప్తాడు. దేవాలయం నాటకం టి. కృష్ణ దర్శకత్వంలో సినిమాగా వచ్చి ఘనవిజయం సాధించింది.

వీరి సినీరంగ ప్రస్థానం కూడా గొప్పగా సాగింది.

ISBN : 978-93-6300-753-9

**సినీరంగం :** ఆరంభమే అక్కినేని ఆదుర్తిలతో కలసి ప్రయోగాత్మక చిత్రం 'మరో ప్రపంచం' సినిమాకి పనిచేశారు. వరసగా 50కిపైగా చిత్రాలకు పనిచేశాడు. ఇందులో కొన్నిటికి మాటలు, కొన్నిటికి మాటలు, పాటలు, కథ, అందించారు. కొన్నింటిలో నటుడిగా కనిపించారు. 'విచిత్ర దాంపత్యం', 'డబ్బుకు లోకం దాసోహం', దేశోద్ధారకులు, పద్మవ్యూహం, సౌభాగ్యవతి, మనుషులు-మట్టిబొమ్మలు, పండంటి సంసారం, కొత్త కాపురం, పుట్టింటి గౌరవం, పల్లెసీమ, భోగభాగ్యాలు, పాడిపంటలు, బంగారు భూమి, సావాసగాళ్ళు, సోగ్గాడు, మానవుడు - దానవుడు, కరుణామయుడు, దయామయుడు, రాజాధిరాజు, ఆంధ్రకేసరి, పులిజూదం, దేవాలయం ఇలా ఎన్నో చిత్రాలకి పనిచేశారు. మానవుడు-దానవుడు, కరుణామయుడు చిత్రాలకి ప్రభుత్వం నుంచి బహుమతి పొందారు. పదునైన సంభాషణలు, హృద్యమైన మానవ సంబంధాలని పెంపొందించే సంభాషణలు, సమాజ కుళ్ళుని కడిగే అగ్నికణాల్లాంటి సంభాషణలు వీరి కలం నుండి వెలువడ్డాయి.

కొన్ని సినిమాలకి పాటలు రాశారు. పాటలు రాయడం ఆయనకి సరదా. అవసరమనుకున్నప్పుడు అడిగి మరీ పాటలు రాసేవారు జాన్సన్. అవి ఆ చిత్రాలకి ఆయువు పట్టుగా నిలిచాయి. పాడిపంటలు చిత్రంలో మన జన్మభూమి... బంగారు భూమి పాడిపంటలతో పసిడి రాశులతో కళకళలాడే జనని... మన జన్మభూమి.. అనే పాట, 'పాడి పంటలు' సినిమా కథకి ఆ పేరు పెట్టినందుకు ఆ సినిమా సారాంశమంతా ఆ పాటలో మిళితం చేసి మెప్పిస్తాడు.

కరుణామయుడు సినిమా క్రీస్తు జీవితం మీద తీసినది. ఆ కథ మొత్తం కలుపుకుని రాసిన పాట 'కదిలింది కరుణ రథం, సాగింది క్షమాయుగం' అనే పాట సినిమా మొత్తం ఒక ఎత్తయితే ఈ పాటొక్కటి ఒక ఎత్తు అనుపించుకుంది. ఆ సినిమా సూత్రధారి విజయచందర్‌తో పాటు అందరినీ ఆకట్టుకున్న పాట ఇది.

దేశోద్ధారకులు చిత్రంలో రాసిన 'స్వాగతం దొరా సుస్వాగతం' అనే పాట. తెలుగుదనాన్ని, తెలుగు సంస్కృతిని తెలుగు పదాల్లో అల్లి అలరించారు.

మానవుడు దానవుడు చిత్రంలో 'టీజింగ్ సాంగ్'లో కూడా సామాజిక స్పృహ ఉండేలా రచన చేస్తాడు. అలాగే కరుణామయుడు, దయామయుడు వంటి భక్తి చిత్రాల్లో కూడా సామాజిక స్పృహతో కూడిన సంభాషణలు రాస్తాడు.

ఒక్క సినిమా, నాటకరంగమే కాకుండా టి.వి. రేడియో రంగాల్లో పనిచేసే ఎందరో వీరి సాన్నిహిత్యంలో, సాహచర్యంలో సంగీతం, గానం, సంభాషణలు మొదలగు వాటిలో మెలకువలు నేర్చుకుని ఎదిగారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా మనసులో కల్మషం లేకుండా కలిసి పోవడం జాన్సన్ నైజం.

ISBN : 978-93-5300-753-9

ఉషశ్రీ పిక్చర్స్, పద్మాలయ పిక్చర్స్, సురేష్ ప్రొడక్షన్స్ రాధాచిత్ర (విజయ చందర్) చిత్రాలకు ఎక్కువగా పనిచేశారు.

ఏమైనా విజయచందర్ (కరుణామయుడు సినిమా క్రీస్తు పాత్రధారి) అన్నట్లు సినిమారంగంలో మోదుకూరి జాన్సన్ కృషికి రావలసినంత గుర్తింపు రాలేదు. కళావాచస్పతి జగ్గయ్య వీరిని 'అగ్ని కవి'గా అభివర్ణిస్తారు. ఏమైనా నాటకాలు, సినిమాలు, సాహిత్యం, రాజకీయాలు, కార్మిక సమస్యలు ఇలా ఎన్నో విషయాలలో మెలిసిన వీరి కలం డిసెంబరు 24-1988న ఆగిపోయింది. వీరి రచనల ద్వారా శాశ్వతంగా జనంలో శాశ్వతంగా నిలిచిపోయింది.

వీరి గురువు జాషువ అన్నట్లు కవియు మరణించె ఒక తారగగనమెక్కె అని సినీవినీలాకాశంలో తారగా వెలుగుతుంటాడు. అలాగే వీరు పోయినపుడు మధురకవి నూతక్కి అబ్రహాం గారు రాసిన మాటలు

"పదము పదమున సుధలొల్కు భావమొదవ
సరస రాజ్యమేలిన చక్రవర్తి
అమరసింహుడు జాన్సన్ ఆర్యసుతుడు
కన్నుమూసిన ఆంధ్రమే చిన్నబోయె!" అన్న పలుకులు యదార్థం

మోదుకూరి జాన్సన్ గురించి రేఖా మాత్రంగా చేసిన పరిచయం ఇది ఆయన రచనలు, సినిమాల గురించి జీవితం గురించి వివిధ కోణాల్లో పరిశోధనకు అవకాశం ఉంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. కాకి కవి మాతంగ సమ్రాట్ వీరాహు - మోదుకూరి జాన్సన్
2. నటనాలయం
3. ఆత్మీయవాణి పత్రిక
4. నవతెలంగాణ పత్రిక
5. సాక్షి పత్రిక